నేటి నుంచి సంక్రాంతి సెలవులు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 10 : జిల్లాలోని అన్ని యాజమాన్యాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఈ నెల 11 నుంచి ఈ నెల 17వ తేదీ వరకు ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ప్రకటించింది. ఈ సెలవులను ప్రైవేట్ యాజమాన్యాలు అమలు చేయాలని, సెలవుల్లో తరగతులు నిర్వహించరాదని డీఈవో సోమశేఖరశర్మ ఆదేశించారు. ఇంటర్ విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు ఈ నెల 11 నుంచి 16వ తేదీ వరకు సెలవులు ప్రకటించినట్లు ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి కె.రవిబాబు తెలిపారు.

నేడు బీఆర్ఎస్ సమావేశం

బోనకల్లు, జనవరి 10: మండలంలోని రావినూతల గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ నివాసంలో నిర్వహించనున్న ఈ సమావేశానికి ముఖ్య కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశానికి జడ్పీ, టీఎస్ సీడ్స్ మాజీ చైర్మన్లు లింగాల కమల్‌రాజు, కొండబాల కోటేశ్వరరావు హాజరుకానున్నట్లు చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం రూరల్, జనవరి 10: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏదులాపురం ఏఈ ప్రభాకర్ రావు శుక్రవారం తెలిపారు. నిర్వహణ పనుల కారణంగా పెద్దతండా, గుర్రాలపాడు, జలగంనగర్, వెంకటగిరి ఫీడర్ల పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు.

పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్‌గా శివరామకృష్ణ

తిరుమలాయపాలెం, జనవరి 10: పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్‌గా తిరుమలాయపాలెం మండలం కొక్కెరేణికి చెందిన చావా శివరామకృష్ణ ఎంపికయ్యారు. మండలంలోని కాకరవాయి, రఘునాథపాలెం, మహ్మదాపురం, కొక్కెరేణి గ్రామాలకు చెందిన ఉప్పనూతల నాగేశ్వరావు, ఓర వెంకటేశ్వర్లు, బోడపట్ల నర్సయ్య, బెల్లం రమేశ్, దారవత్ బుజ్జిలు ఆత్మ డైరెక్టర్లుగా ఎంపికయ్యారు.

శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లిటౌన్, జనవరి 10: వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని శుక్రవారం తెల్లవారుజామున సత్తుపల్లి మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య దంపతులు దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించగా స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు.

జగ్జత్ సింగ్‌కు మద్దతుగా సీపీఎం నిరాహార దీక్ష

నిరాహార దీక్షలో పాల్గొన్న సీపీఎం నాయకులు

కూసుమంచి, జనవరి 10: రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో 46 రోజులుగా రైతులు ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని సీపీఎం నాయకులు విమర్శించారు. అక్కడ నిరాహార దీక్ష చేస్తున్న రైతు సంఘం నేత జగ్జత్ సింగ్ దాల్లేవాల్‌కు మద్దతుగా సీపీఎం అనుబంధ రైతు సంఘం నాయకులు, రైతులు కూసుమంచిలో శుక్రవారం రైతు దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకుడు మల్లెల హన్మంతరావు మాట్లాడుతూ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. నాయకులు తాళ్లూరి రాజశేఖర్, బిక్కసాని గంగాధర్, శీలం గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేష్

తిరుమలాయపాలెం, జనవరి 10: అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేశ్ డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్న వారికి కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. మండలంలోని మేడిదపల్లిలో శుక్రవారం జరిగిన పార్టీ మండలస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, అర్హులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు కొమ్ము శ్రీను, షేక్ బషీరుద్దీన్, అంగిరేకుల నర్సయ్య, వెగినాటి మంగతాయి తదితరులు పాల్గొన్నారు.

తనికెళ్ల ఎంపీపీఎస్‌కు సౌండ్‌సిస్టమ్ వితరణ

కొణిజర్ల, జనవరి 10: మండలంలోని తనికెళ్ల ఎంపీపీఎస్(హెచ్‌డబ్ల్యూ) పాఠశాలకు స్నేహహస్తాలు ఫౌండేషన సహకారంతో తల్లపురెడ్డి అచ్యుతవిజయ(వైరా) జ్ఞాపకార్థం శుక్రవారం సౌండ్‌సిస్టమ్‌ను అందజేశారు. విద్యార్థులకు నోట్, టేబుల్, డ్రాయింట్ పుస్తకాలు, పెన్సిల్స్, పరీక్షా సామగ్రిని ఎంఈవో అబ్రహ్మం ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో స్నేహహస్తాలు ఫౌండేషన్ కోఆర్డినేటర్ తాయి కరీముల్లాబాబు, హెచ్ఎం వీ.రామ్మోహన్‌రావు, ఎల్.మహాలక్ష్మి, జే.పవన్, సీఆర్‌పీ రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖమ్మం ఎడ్యుకేషన్ : ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులపై బోగి పండ్లు పోస్తున్న టీచర్లు, రెజొనెన్స్ ఇన్పోలో బోగిమంట వేస్తున్న డైరెక్టర్లు, మధిర : పాఠశాలలో బోగి మంటలు

విద్యాసంస్థల్లో సంక్రాంతి వేడుకలు

వేంసూరు : ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

వైరాటౌన్ : వాణి వివేకానంద విద్యాలయంలో..

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 10 : ఖమ్మం నగరంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో డైరెక్టర్ కడారి రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నిధిరాజ్‌గుప్తా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వీడీవోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్పో పాఠశాలలో డైరెక్టర్స్ ఆర్‌వీ నాగేంద్రకుమార్, నీలిమ, కె.శ్రీధర్‌రావు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. క్రియేటివ్ హైస్కూల్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కరస్పాండెంట్ బిజ్జాల కమలాకర్, డైరెక్టర్ కౌషిక్ బిజ్జాల పాల్గొన్నారు. విద్యాక్షేత్ర పాఠశాలలో డైరెక్టర్స్ సౌభాగ్య, భారతి, నాగభూషణం పాల్గొన్నారు. జిల్లాలోని మరికొన్ని పాఠశాలల్లో సంక్రాంతి వేషధారణల పోటీలు, ముగ్గుల పోటీలు, ఇంకొన్ని పాఠశాలల్లో బోగి మంటల వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయా పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఖమ్మంరూరల్ : గోళ్లపాడు పాఠశాలలో..

తిరుమలాయపాలెం : పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి : మంత్రి తుమ్మల

గోదాము నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల

సత్తుపల్లిటౌన్, జనవరి 10: రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లి నియోజకవర్గం అంటే తనకు ఇష్టమని, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని బుగ్గపాడు, కాకర్లపల్లి, సత్తుపల్లి పట్టణం గ్రామాల్లో పలుఅభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. కాకర్లపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో 200 మెట్రిక్ టన్నుల గోదాం, ఆఫీసును ప్రారంభించారు. పట్టణంలో చాకలి ఐలమ్మ మోడ్రన్ దోభీఘాట్‌లో సింగరేణి వ్యవసాయ గోదాంకు ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. కాకర్లపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాను ఏ నియోజకవర్గంలో నుంచి ప్రాతినిధ్యం వహించినా సత్తుపల్లి అంటే తనకు ఎంతో ఇష్టమని, సత్తుపల్లి ప్రజలు సుఖసంతోషాలతో ఉండటమే తన లక్ష్యమని తెలిపారు. వచ్చే ఉగాది కల్లా వేంసూరు మండలంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సొసైటీ అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు, సత్తుపల్లి మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం మండల కమిటీ ఎన్నిక

కారేపల్లి, జనవరి 10: తెలంగాణ మున్నూరుకాపు సంక్షేమ సంఘం మండల నూతన కమిటీని కారేపల్లిలోని సంఘం రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల నివాసంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా గమిడి నర్సింహరావు, ముత్యాల సురేశ్, కోశాధికారిగా వాకాటి సురేశ్, ఉపాధ్యక్షుడిగా కొలిశెట్టి హుస్సేన్, సహాయ కార్యదర్శిగా ఆవుల సతీశ్, కమిటీ సభ్యులుగా పొట్లకాయల రమేశ్, వెంకటేశ్వర్లు, సింగంశెట్టి బ్రహ్మం, పోతుల నర్సింహరావు, సిద్దంశెట్టి చిననాగయ్య, నూకల నగేశ్, కడియాల సుధాకర్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో అడప పుల్లారావు, శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు, సుధాకర్, వెంకన్న పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

తిరుమలాయపాలెం, జనవరి 10: సైబర్ నేరాల అంశంపై తిరుమలాయపాలెం గ్రామస్తులకు స్థానిక పోలీసులు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. ఇటీవల సైబర్ నేరస్తులు అనేక ఎత్తుగడలతో వాయిస్ కాల్స్, వీడియో కాల్స్ చేస్తూ బెదిరిస్తుంటారని అన్నారు. వారి ఫోన్ కాల్స్‌కు స్పందించిన మన వివరాలు చెబితే మన బ్యాంకు ఖాతాల్లోని నగదును కాజేస్తారని వివరించారు. అందుకని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు అడిగే అపరిచితుల కాల్స్‌ను నమ్మవద్దని సూచించారు. అలాంటి కాల్స్ వచ్చినప్పుడు 1930 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఎస్సై రామలింగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

న్యూవిజన్‌లో హిందీ భాషా దినోత్సవం

వేడుకల్లో పాల్గొన్న న్యూవిజన్ విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 10 : ఖమ్మం నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హిందీ భాష పట్ల విద్యార్థుల్లో ఉన్న భయాన్ని తొలగించుటకు భాష పట్ల అభిరుచిని పెంపొందించుటకు నాటికలు, నృత్య ప్రదర్శనలు చేశారు. క్విజ్ నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్, ప్రిన్సిపాల్ అబాద్‌అలీ పాల్గొన్నారు. ఎస్ఆర్‌అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన హిందీ భాషా దినోత్సవంలో ప్రిన్సిపాల్ జాకీరుల్లా మాట్లాడుతూ దేశంలోని విభిన్న భాష, సంస్కృతుల ప్రజలను వారసత్వంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగించే భాషగా హిందీ ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. కార్యక్రమంలో గౌసియా, మధు, శాస్త్రి, రమాసత్యవతి పాల్గొన్నారు.

కళ్ల పరిరక్షణకు జాగ్రత్తలు అవసరం

సత్తుపల్లిటౌన్, జనవరి 10: కళ్ల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తలు తీసుకోవాలని శరత్ మాక్సివిజన్ ఆసుపత్రి వైద్య సిబ్బంది అన్నారు. శుక్రవారం సత్తుపల్లిలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి భద్రుద్దీన్ ప్రారంభించారు. అనంతరం కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్యసిబ్బంది మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి నేత్ర పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది విక్రమ్‌సింగ్, భాషా, ప్రశాంత్, శ్రీకాంత్, నాయకులు రామిశెట్టి సుబ్బారావు, వెంకటరత్నం, ప్రకాశరావు, సాంబశివరావు, రత్తయ్య, బాలశౌరి, సత్యనారాయణరెడ్డి, మధుసూదన్‌రాజు పాల్గొన్నారు.

మావోయిస్టు మృతదేహాల గుర్తింపు

కొత్తగూడెం క్రైం, జనవరి 10 : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా-బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో గురువారం జరిగిన ఎదురుకాల్పుల్లో మృతిచెందిన ముగ్గురు మావోయిస్టులను గుర్తించినట్లు సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. సుక్మా-బీజాపూర్ జిల్లాల సరిహద్దు జగర్‌గుండా పోలీస్‌స్టేషన్ పరిధి గుండ్రాతిగూడెం-పాలిగూడెం అడవుల్లో గురువారం జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందిన విషయం విదితమే. మృతుల్లో ఇంప్రోవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్(ఐఈడీ) తయారీలో నిపుణుడైన హార్డ్‌కోర్ మావోయిస్టు, రూ.8 లక్షల రివార్డు గల 30వ నెంబర్ ప్లాటూన్ డిప్యూటీ కమాండర్ కొర్సా మహేశ్‌తోపాటు ఏరియా కమిటీ మెంబర్లు మడవి నవీన్, అవలం భీమా ఉన్నట్లు వెల్లడించారు. అలాగే ఘటనా స్థలం నుంచి భారీగా ఆయుధ, వస్తు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ ఆపరేషన్ సుక్మా జిల్లా డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా 203, 204, 206, 208 బెటాయలిన్లతోపాటు సీఆర్‌పీఎఫ్ 241, 131 బెటాలిన్ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగినట్లు పేర్కొన్నారు.

చిన్నారిపై అఘాయిత్యం

నిందితుడిపై పోక్సో కేసు నమోదు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 10 : చాక్లెట్ ఇస్తానని నమ్మించి ఓ దుర్మార్గుడు చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతినగర్‌లో గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రశాంతినగర్‌లోని ఓ ప్రైవేటు కళాశాల మెస్‌లో వంట చేస్తున్న ఓ కుటుంబం అక్కడే నివసిస్తోంది. ఈ క్రమంలో అదే వంట విభాగంలో పనిచేస్తున్న శ్రీకాంత్ ఆ కుటుంబానికి చెందిన చిన్నారిపై కన్నేశాడు. చాక్లెట్ కొనిస్తానని చెప్పి మరో గదిలోకి ఆ చిన్నారిని తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. దీంతో బాలిక కేకలు వేయడంతో నిందితుడిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై రమణారెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. చిన్నారిని వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE JUDGE, FAMILY COURT AT KARIMNAGAR
F.C.O.P.No. 156 OF 2023
Between:
VUMMENTHALA VAMSHI KRISHNA ...Petitioner
AND
VUMMENTHALA @ ALLA SUPRIYA & Another ...Respondent
To,
Respondent No.2
LAXMAN ISHLAVATH, S/o. Bhima Ishalavath, Aged: Not known, Occ: not known, R/o. H.No. 4-10, MOKKAWPADU, KHAMMAM DIST.
Whereas the above named petitioner filed above Divorcer O.P against you & Respondent No.1, under Sec.13 (I) (i-a) of Hindu Marriage Act-1955 FOR DECREE OF DIVORCE. Notices were sent to you but you have avoided receiving the same. The above case is posted on 27-01-2025 at 10:30 AM for your APPEARANCE.
Therefore, you are hereby directed to appear before the above said court on the said date and time in person or through a pleader. In default of your appearance the matter will be heard and determined in your absence.
// By order of the Court //
Sd/- R. SHYAM SUNDER REDDY, R.V. GEETHA REDDY, Advocates
H.No. 3-7-136, Vavilalapalli, Karimnagar.
Cell: 80089 90008, 90003 50003.

'నిరుపేద విద్యార్థులకు అండగా గురుకులాలు'

మధిర రూరల్, జనవరి 10: ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు గురుకులాలు అండగా నిలుస్తున్నాయని ఎంఈవో వై.ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యార్థులు వీటిని చక్కగా వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కృష్ణాపురంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పానల్ ఇన్స్పెక్షన్ సందర్భంగా టీం లీడర్‌గా ఎంఈవో ప్రభాకర్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీం మెంబర్లు కూడా హాజరై గురుకుల పాఠశాలలో అమలవుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. బోధనా రికార్డులు, విద్యార్థుల ప్రగతి పత్రాలు, విద్యార్థుల మోనూ తదితరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపా శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ రాములు పాల్గొన్నారు.

సైన్స్‌ఫెయిర్‌లో ఎస్ఎఫ్ఎస్ ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న రాజారెడ్డి

రఘునాథపాలెం, జనవరి 10 : రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఖమ్మం నగరం బల్లేపల్లికి చెందిన ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ఎస్‌వీకేయు పాఠశాలలో రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్ జరిగింది. ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న టీ సత్యసాయి, సీహెచ్ యశ్వంత్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ కమ్యునికేషన్‌లో రైతులు పండించిన పంటలు అకాల వర్షాలకు తడవకుండా సెన్సార్ అప్రమత్తం చేసే విధానాన్ని నమూనా ద్వారా ప్రదర్శనలో ఉంచారు. ఈ ప్రదర్శనకు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించింది. ప్రతిభ చాటిన విద్యార్థులను కరస్పాండెంట్ రాజారెడ్డి అభినందించారు.

ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

చెక్కును అందజేస్తున్న సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, జనవరి 10 : ఖమ్మం పోలీస్ కంట్రోల్ రూమ్ బాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కానిస్టేబుల్ హెచ్ కోక్యా కుటుంబ సభ్యులకు రూ.8 లక్షల భద్రతా ఎక్స్‌గ్రేషియా చెక్కును శుక్రవారం ఖమ్మం సీపీ సునీల్ దత్ అందజేశారు. సీపీ మాట్లాడుతూ శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందిస్తామనారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కారేపల్లి, జనవరి 10: తెలంగాణ మోడల్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కారేపల్లి మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆసంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణనాయక్, ఉపాధ్యాయులు భాస్కర్, ఫణికుమార్, అనిల్, మల్లేశ్వరరావు, బానోత్ శ్రీను, రామారావు, నరేందర్, ఫాతిమ, కృష్ణజ్యోతి, అరుణ, రిజ్వానా, విజయలక్ష్మి, స్రవంతి, దుర్గాభవాని, కవిత పాల్గొన్నారు.

వైరాటౌన్, జనవరి 10: తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475, రాష్ట్ర కమిటీ రూపొందించిన 2025 సంవత్సరం క్యాలెండర్‌ను స్థానిక వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.నవీనజ్యోతి ఆవిష్కరించారు. కార్యక్రమంలో నక్కా ప్రసాద్‌బాబు, నాయకులు ఏ.శ్రీనివాసరావు, స్వప్న, గుజ్జూరు శ్రీనివాసరావు, మేదర వెంకటముత్యం, బండి ఈశ్వర్, గౌరశంకర్ పాల్గొన్నారు.

పవర్‌ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

వేంసూరు, జనవరి 10: మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ పవర్‌ప్లాంట్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం స్థలాలను పరిశీలించాలని ఆదేశాల మేరకు మండలంలోని రాయుడుపాలెంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రంజిత్‌కుమార్, విద్యుత్‌శాఖ ఏఈ అనిల్, సర్వేయర్, రెవెన్యూ సిబ్బందితో కలిసి స్థలాలను శుక్రవారం పరిశీలించామని తహసీల్దార్ ఎంఏ.రాజు తెలిపారు.

రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని పరిష్కరించాలి

వైరాటౌన్, జనవరి 10: వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని పరిష్కరించాలని, రైతులు పండించిన పంటలకు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ పంజాబ్, హర్యానా సరిహద్దులో ఖనేరీలో 46 రోజుల నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్‌సింగ్ దలైవాల్‌కు మద్దతుగా శుక్రవారం వైరాలో సంఘీభావంగా రైతులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వల్ల వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షోభంలో ఉన్నారని అన్నారు. గత ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ నల్ల చట్టాలను రద్దు చేసి చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి రైతునేత జగ్జత్‌సింగ్ దలైవాల్ ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతిరావు, దొడ్డపనేని కృష్ణార్జున్‌రావు, సంక్రాంతి నర్సయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి రిజిస్ట్రేషన్‌లపై సమగ్ర దర్యాప్తు చేయాలి

వైరాటౌన్, జనవరి10: వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మూడు రోజులు క్రితం అర్ధరాత్రి 99 రిజిస్ట్రేషన్‌లు చేశారని, రిజిస్ట్రేషన్లపై దర్యాప్తు పూర్తయ్యే వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సీజ్ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన వైరాలో మాట్లాడారు. వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కోట్లాది రూపాయలు అవినీతిపై గతంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన, నిరసన ధర్నాలు చేపట్టామని, అయినా అధికారులు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమగ్ర దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

'పెండింగ్ డీఏలను ప్రకటించాలి'

బోనకల్లు, జనవరి 10: పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్లులో శుక్రవారం జరిగిన సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, రెసిడెన్షియల్ పాఠశాల సమయ పాలనను మార్చాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు సద్దాబాబు, రంగారావు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

'రేపు ఎస్‌జేకేఎం సిల్వర్ జూబ్లీ వేడుకలు'

ఎర్రుపాలెం, జనవరి 10: ఎర్రుపాలెంలోని ఎస్‌జేకేఎం కళాశాలలో పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో ఈ నెల 12న సిల్వర్‌జూబ్లీ వేడుకలను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాగిరెడ్డి సౌజన్య తెలిపారు. పూర్వ విద్యార్థులతో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె సిల్వర్‌జూబ్లీ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కళాశాల స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

ప్రమాదంలో కాలిపోయిన పూరిల్లు

సత్తుపల్లిటౌన్, జనవరి 10: మండలంలోని బేతుపల్లి గ్రామంలో రమేశ్‌కు చెందిన పూరిల్లు షార్ట